క్లుప్తంగా

అవార్డుల ప్రదానం

నిజామాబాద్‌నాగారం: వైశ్య లైమ్‌లైట్ అవార్డును జిల్లాకు చెందిన పబ్బ సాయిప్రసాద్ అందుకున్నారు. ఆదివారం వైశ్య లైమ్ లైట్–2023 ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ కేటగిరీలో పబ్బ సాయి ప్రసాద్‌కు రెండు అవార్డులు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో 72 మంది పోటీలో ఉండగా 3వ స్థానంలో ఆయన నిలిచారు. అవార్డుని తెలంగాణలో ఆర్య వైశ్య ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, శాసన మండలి సభ్యులు బొగ్గారపు దయానంద్ గుప్తా, నిర్వాహకులు ఇమ్మడి శివల చేతుల మీదుగా అందుకున్నారు.

సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూకే సాధ్యం

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ టీచర్ల సమస్యలు పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావ్ అన్నారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్లులు ఈ నెల చివరి నాటికి వస్తాయన్నారు. బదిలీలు, పదోన్నతులు కూడా ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్ ఉన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరగాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని, ఈ ఎన్నికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మండల అధ్యక్షుడు బున్నె రవి పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్ష పదవిని కొందరు ఏకపక్షంగా ప్రకటించారని, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలిపారు. పార్టీ మెంబర్‌షిప్ కూడా చేయని వ్యక్తికి మండల అధ్యక్ష పదవి ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఈవిషయంలో మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా పని చేస్తామని, వ్యక్తుల కోసం పార్టీని వాడుకోవడం సరికాదన్నారు. సమావేశంలో సిర్పూర్ ఎంపీటీసీ బొడ్డు రఘు, ఉపాధ్యక్షుడు సాయికుమార్, ఉమేష్, కిషన్, తదితరులున్నారు.

బీజేపీతోనే అన్నివర్గాలకు సంక్షేమం



సుభాష్‌నగర్: బీజేపీతోనే దేశంలోని అన్నివర్గాలకు సంక్షేమం సాధ్యమని బీజేపీ కార్పొరేటర్, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట 21వ డివిజన్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ.. 9 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఆవాస్ యోజన, రేషన్‌దారులకు ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భారత్, మరుగుదొడ్ల నిర్మాణం, ఆత్మ నిర్భర్ భారత్, ఉచిత కరోనా వ్యాక్సిన్, తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ప్రజల్లో బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకత ఉందని, అనేక హామీలిచ్చి విస్మరించిన చరిత్ర బీఆర్‌ఎస్‌ది అని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నాయకులు నవీన్, ముత్తయ్య, యెండల సాగర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

కల్లుడిపోలో అవినీతి అక్రమాలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని ఓ కల్లుడిపోలో(డిపో–3)లో ఏడేళ్లుగా రూ.100కోట్ల అవినీతి అక్రమాలు జరిగాయని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని భూమా గంగాధర్, తిరుమలేశ్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. నగరంలో కల్లు డిపో–3లో అర్హులైన గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందని, న్యాయం చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించామన్నారు. కేవలం డబ్బులు సంపాదించడమే పనిగా పెట్టుకొని అమయాకుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. నిరుపేద కార్మికులు సొమ్మును జమ చేసుకుంటే మింగేశారన్నారు. అధికారులే వీరి చుట్టాలుగా, రాజకీయ నాయకులే హస్తంగా ఉంటున్నారన్నారు. గులాబి కండువా మాటున రూ.100కోట్ల అవినీతి జరిగిందన్నారు. గత ఏడాది ఇదే సమస్యలపై ప్రశ్నించామని ఎమ్మెల్సీ కవితకు, స్థానిక ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తాకు విన్నవించినా పట్టించుకోదన్నారు. డిపో–3లో జరుగుతున్న అక్రమాలపై పత్రికల్లో వచ్చిన కథనాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. శంకర్‌గౌడ్, అశోక్ రోస్ గౌడ్, రంజిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హతున్నా ఆధునీకీకరణ శూన్యం

- అభివృద్ధికి నోచుకోని ఇందల్వాయి పీహెచ్‌సీ
- వసతుల లేమితో పాటు సిబ్బంది కొరత



ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పిచ్చి మొక్కలతో ఉన్న ఆసుపత్రి వెనక భాగం

ఇందల్వాయి: అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలున్నా ఆధునీకీకరణ సున్నా అన్న చందంగా మారింది ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్న ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలో 90 వేల జనాభాతో కూడిన రెండు మండలాల్లోని 48 గ్రామాలున్నాయి. 79 మంది ఆశా వర్కర్లు, 22 మంది ఏఎన్ఎమ్‌లు, 13 మంది ఎంఎల్‌హెచ్‌పీలు ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంతటి పరిధి, ప్రాముఖ్యత ఉన్న ఆరోగ్య కేంద్రం పూర్తి స్థాయిలో ఆధునీకరణకు నోచుకోకపోవడంతో నిరుపేదలు ప్రైవేటు ఆస్పత్రుల వైపు మొగ్గ చూపుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు.

సమస్యలు ఇలా.. నమ్మకం కలిగేదెలా

ఆరోగ్య కేంద్రం భవనంలో తీవ్రమైన నీటి కొరత, పారిశుధ్య లోపం, టాయిలెట్ల లేమి, సిబ్బంది కొరత, విద్యుత్ సమస్య, పాతబడ్డ భవనం, సరిపడా గదులు, సమావేశపు హాలు లేకపోవడం ఒక ఎత్తయితే 16 సబ్ సెంటర్లలో ఐదింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగితావి ఎలాంటి సౌకర్యాలు లేని ఇతర ప్రభుత్వ, పంచాయతీ భవనాల్లో కొనసాగుతున్నాయి. ఆరోగ్య కేంద్రం భవనం చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగినా పట్టించుకునే నాథుడు లేడు. భవనం స్లాబు పెచ్చులూడి పడుతున్నాయని సిబ్బంది ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్, ఫార్మాసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామాల్లో వైద్య సేవలు విస్తరించే ఆరు సెకండ్ ఏఎన్ఎమ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పాటు ప్రధాన వైద్య సిబ్బంది డిప్యుటేషన్‌పై వస్తూ పోతూ ఉండటం, పూర్తి స్థాయిలో ప్రజలకు సేవలు అందటం లేదనే విమర్శలు ఉన్నాయి.

హామీలు ఘనం.. ఆచరణ శూన్యం

గతంలో ఇందల్వాయి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, కేంద్ర స్థాయి అధికారులు ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ఎన్నో హామీలు ఇచ్చినా అమలు కాలేదు. చివరకు మొక్కుబడిగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.18 లక్షల మంజూరైనా మొదలైన పనులు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

ఆధునీకీకరిస్తే బాగుంటుంది

ఇందల్వాయి పీహెచ్‌సీని ఆధునీకరిస్తే ప్రయోజకరంగా ఉంటుంది. 12 గంటలు మాత్రమే వైద్య సేవలు అందించే ఆస్పత్రిని 24 గంటలకు మార్చి సరిపడా వైద్య సిబ్బంది, పరికరాలు, టెక్నీషియన్లను కేటాయిస్తే ప్రజలతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు వేగంగా వైద్యం అందించే అవకాశం ఉంటుంది.
– శంకర్, ఆరోగ్య విస్తరణ అధికారి, ఇందల్వాయి పీహెచ్‌సీ

మెరుగుపరచాలి

ప్రైవేటు వైద్యం పేదలకు అందనంత ఖరీదైన నేటి రోజుల్లో ప్రభుత్వ వైద్య విధానాన్ని బలపర్చి నాణ్యమైన సేవలు ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ ఆస్పత్రులు, గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు సరిపడా నిధులు, వైద్య సిబ్బందిని కేటాయిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.
– భూషణ్ రెడ్డి, గడ్కోల్

ఘనంగా బోనాల పండుగ



బోనం ఎత్తుకున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్



కోటగల్లీలో.. మాజీ మేయర్ ఆకుల సుజాత

సాక్షి నెట్‌వర్క్:నగరంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పువాయిదాల నడుమ బోనాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్ బోనం ఎత్తుకుని మెడికల్ కళాశాల వరకు వచ్చారు. అక్కడ బంగారు మైసమ్మకు వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించారు. కోటగల్లీలో నగర మాజీ మేయర్ ఆకుల సుజాత, మైసమ్మ మాతకు బోనాలు సమర్పించారు.

అర్సపల్లిలో ఊర పండుగ



విగ్రహాలను తీసుకెళ్తున్న అర్సపల్లి గ్రామస్తులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని 15వ డివిజన్ అర్సపల్లిలో ఆదివారం ఘనంగా ఊరపండగ నిర్వహించారు. అర్సపల్లిలో ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి ఊరపండగ నిర్వహించుకుంటారు. కాగా కరోనా సమయంలో ఊరపండగ నిర్వహించలేక పోవటంతో తొమ్మిది సంవత్సరాల అనంతరం ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా ఊర పండగను జరుపుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం ఉదయం మాతను ఆయా ఆలయాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వీడీసీ అధ్యక్షుడు సిర్ప గంగాధర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో మార్గదర్శనం

నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజులపేట వీరభద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గురు మార్గదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలాస్‌కు చెందిన శ్రీ మల్లికార్జున శివ ఆచార్య స్వామి పాల్గొన్నారు. సోమలింగ శివ ఆచార్య స్వామీజీ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కూడా తమ తమ పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్పాలని, గురువు పట్ల విధేయత నేర్పాలని అప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి బస్వారాజ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని వినతి

సిరికొండ: సిరికొండ రెవెన్యు శివారు పరిధిలో గల సర్వే నెంబర్–532లో నెలకొన్న భూ సమస్యను పరిష్కరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆ భూమిని పేద పట్టాదారులు సాగు చేసుకుంటుంటే అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. అటవీ అధికారులతో మాట్లాడి పేదలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

నిధుల మంజూరు పత్రాల అందజేత

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధుల మంజూరు పత్రాలను బాధ్యులకు బాజిరెడ్డి గోవర్దన్ ఆదివారం అందచేశారు. చీమన్‌పల్లిలో మున్నూరు కాపు సంఘానికి రూ. 10 లక్షలు, తాటిపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ హాల్‌కు రూ.5 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.3 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తాటిపల్లి సర్పంచ్ తిరుపతి, శివారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇందల్వాయి: తిర్మన్‌పల్లిలో కొద్ది రోజుల క్రితం హత్యకు గురైన షేక్ నబీసాబ్ కుటుంబాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం పరామర్శించి నగదు సహాయాన్ని అందించారు. అనంతరం వెంగల్‌పాడ్ గ్రామానికి చెందిన లావుడ్య గోపి, మాలవత్ రెడ్డిలు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రమేష్ నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, తదితరులున్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్/ఆర్యనగర్ శ్రీమహాలక్ష్మి పద్మశాలి సంఘం 46వ తర్ప నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఆ సంఘ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు కొండ గంగాచరణ్, ప్రధాన కార్యదర్శి క్యాతం గంగాధర్, కోశాధికారి చాట్ల రవీందర్‌తో పాటు కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి చిలుక జగదీశ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు దీకొండ యాదగిరి మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం రాజకీయాలకతీతంగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మాండ్లు, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు బిజ్జు దత్తాతిర, గుజ్జేటి వెంకట నర్సయ్య, రాపెల్లి గురుచరణ్, తదితరులున్నారు



ప్రమాణ స్వీకారం చేస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

పద్మశాలి సంఘం కోశాధికారికి సన్మానం

సుభాష్‌నగర్: పద్మశాలీ సంఘం తర్ప– 6 సంఘానికి కోశాధికారిగా ఎన్నికైన బొడ్డుల స్వామిని సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీ సమాజానికి విశేషంగా సేవ చేయాలని ఆకాంక్షించారు. కోట నాగేష్, రమేష్, పెంటి బాలరాజు, బొడ్డుల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు గురు పూర్ణిమ యజ్ఞం

నిజామాబాద్ సిటీ: పతంజలి యోగా సమితి, బీఎస్‌టీ(భారత్ స్వాభిమాన్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సోమవారం గురు పూర్ణిమ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు తొర్తి బుచ్చన్న ఆదివారం తెలిపారు. ఆదివారం నగరంలోని బీఎస్‌టీ కార్యాలయంలో పతాంజలి యోగ సమితి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడారు. యోగా శిక్షకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

9న చలో బ్రాహ్మణ గర్జన

నిజామాబాద్ సిటీ: ఈ నెల 9న హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించే చలో బ్రాహ్మణ గర్జనను బ్రాహ్మణులు విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ తెలిపారు. ఆదివారం నగరంలోని మహాలక్ష్మీనగర్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో గర్జనకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, కోశాధికారి కులకర్ణి రమేష్, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ భరద్వాజ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి

సుభాష్‌నగర్: న్యాయవాదులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని మంత్రి అధికారిక నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి పలు విలువైన సూచనలను రాజేందర్‌రెడ్డి వివరించారు. అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రూ.వంద కోట్ల నిధిని కేటాయించారని, ఆ నిధితోనే వేలాదిమంది న్యాయవాదులకు ఆరోగ్య భీమా పథకం అమలవుతుందన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధి నుంచి న్యాయవాదుల మరణాంతరం రూ.4లక్షలు పరిహారం అందిస్తున్నామని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించి కృషి చేస్తానని హామీనిచ్చారన్నారు.

సమ్మెకు సిద్ధం

నిజామాబాద్‌నాగారం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని ఎండీఎం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి అన్నారు. ఆదివారం నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7న ఆర్‌డీవో కార్యాలయం ఎదుట నిరసన ఉంటుందన్నారు. ఈ నెల 10లోగా సమస్యలు పరిష్కారం కాకుంటే నిరవధికంగా సమ్మెకు వెళ్తామన్నారు. జిల్లాలో రూ. 8 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. నాయకులు సుధాకర్, యూనియన్ అధ్యక్షులు బైరి సాయమ్మ ఉన్నారు.

వాహనదారులకు జరిమానా



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు రూ. 3,200 జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో మహేశ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ధ్రువపత్రాలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను తీసుకెళ్లవద్దని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంగా నడిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 24మంది వాహనదారులకు రూ. 3,200 జరిమానాలు విధించామని, ఇప్పటికే చలాన్లు విధించిన వాహనదారులు కూడా చెల్లించాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు దయాల్‌సింగ్, రమేశ్‌బాబు, కానిస్టేబుల్ దూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన మహాలక్ష్మి కాలనీవాసులు

- డ్రైనేజీ వాటర్ ఇళ్లను ముంచెత్తుతున్నాయని ఆవేదన
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని డిమాండ్



మాణిక్ బండార్ శివారులోని మహాలక్ష్మి కాలనీ

నిజామాబాద్‌నాగారం: తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ మున్సిపల్ పరిధిలోని మాణిక్ బండార్ శివారు మహాలక్ష్మీ కాలనీవాసులు రోడ్డెక్కారు. ఆదివారం వారు నిరసన తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని నినదించారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదులు చేయనున్నట్లు వెల్లడించారు.

ఇదీ పరిస్థితి..

మహాలక్ష్మి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో మురుగునీరు ఎక్కడపడితే అక్కడ నిలిచి ఉంటుంది. వర్షాకాలం కావడంతో ఖాళీ స్థలాల్లో వర్షపునీటితో పాటు మురుగునీరు నిల్వ ఉంటుంది. అదీ కాక కాలనీలో నిర్మించిన సాయి టవర్స్ అపార్ట్‌మెంట్ మురికి నీటి తో తమ ఇళ్లు మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అపార్ట్ మెంట్ డ్రైనేజీ వాటర్ అడ్డుకునేందుకు ప్రయత్నించగా కాలనీవాసులు అపార్ట్‌మెంట్‌వాసులకు మధ్య వాగ్వాదం జరిగింది. సమస్య పరిష్కారం కాని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించారు. మహాలక్ష్మి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట రమణా రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్వింద్ పాల్గొన్నారు.



రోడ్డెక్కి నిరసన తెలుపుతున్న మహాలక్ష్మి కాలనీవాసులు

అవినీతి బయటపడుతుందనే సవాల్‌కు వెనకడుగు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్‌లో రూ.1500కోట్లతో అభివృద్ధి చేసినా అని చెప్పుకునే ఎమ్మెల్యే గణేష్ గుప్తా.. అభివృద్ధిపై చర్చించేందుకు 48 గంటలైనా సవాల్‌ను స్వీకరించడం లేదని, అవినీతి బయటపడుతుందనే వెనకడుగు వేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 9వ డివిజన్‌లో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు సమయం, తేదీ చెప్పాలని ఎమ్మెల్యే గణేష్ గుప్తకు సవాల్ విసిరానని, కానీ ఎమ్మెల్యే భయపడి ముందుకు రావడం లేదన్నారు. అభివృద్ధిని పక్కనబెట్టి కార్పొరేటర్లను కొనుగోలు చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని ఎద్దేవా చేశారు. ప్రతి పనిలో కమీషన్ తీసుకుని ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. పోలీసులు, కాంట్రాక్టర్లు, అధికారులను పక్కన పెట్టుకుని శిఖండి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు కోడూరు నాగరాజు, కిరణ్, సాయినాథ్, లక్ష్మీనారాయణ, బంటు రాము, ఇల్లెందుల ప్రభాకర్ పాల్గొన్నారు.

మల్లారం వీడీసీ ఎన్నిక



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం వీడీసీని ఆదివారం గ్రామ పెద్దలు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పోల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా గాజుల శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు గ్రామ మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. సర్పంచ్ నగేష్, వైస్ ఎంపీపీ సాయిలు, ఉపసర్పంచ్ రవి, తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,550	వెండి (కిలో)	73,700
22 క్యారెట్స్	55,823	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	110	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
చిక్కుడుకాయ	100	130	గోజిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	50	70	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	30	50
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సామజవరగమన-10.50
ఎస్‌పీవై(తెలుగు)-1.30,7.30,10.30
ఈ నగరానికి ఏమైంది-4.30

స్క్రీన్-2 ఈ నగరానికి ఏమైంది -10.30,7.30
సామజవరగమన-1.20, 1030
తొలిప్రేమ(తెలుగు)-4.30

స్క్రీన్-3 తొలిప్రేమ(తెలుగు)-10.40
ఈ నగరానికి ఏమైంది-1.35
సామజవరగమన(తెలుగు)-4.30,7.30
సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఆదిపురుష్(తెలుగు)3డీ- 12.00 6.40
ఎస్‌పీవై(తెలుగు) - 3.45,10.25

స్క్రీన్-2 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)- 12.00,3.10,6.20,9.30

స్క్రీన్-3 సామజవరగమన(తెలుగు)-1.10,7.10
మాయపేటిక(తెలుగు)-4.10
నారాయణ అండ్ కం(తెలుగు)-10.10

స్క్రీన్-4 ఇండియానా జోన్స్(ఇంగ్లీష్)- 12.40, 4.00,10.00
లవ్ యు రామ్(తెలుగు)-7.20

దేవి ఎస్‌పీవై(తెలుగు)

నటరాజ్ సామజవరగమన

లలితామహల్ తొలిప్రేమ -11.15 ,2.15
ఈ నగరానికి ఏమైంది - 6.15 , 9.15

విజయ్ ఆది పురుష్ (తెలుగు)